# సాక్షి
## పశ్చిమగోదావరి

శనివారం । 3 । ఫిబ్రవరి । 2024






### మార్చి 9న లోక్‌అదాలత్

పాలకొల్లు సెంట్రల్: మార్చి 9న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించనున్నట్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్‌కుమార్ శుక్రవారం తెలిపారు.



### క్షీరారామంలో..

పాలకొల్లు సెంట్రల్: స్థానిక క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయాన్ని రైల్వే చీఫ్ బ్రిడ్జ్ ఇంజనీర్ ప్రదీప్ గుప్త సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు.



### జగనన్న ఆరోగ్య సురక్ష

నిడమర్రు: గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు చురుగ్గా నిర్వహిస్తున్నారు. ప్రజలకు వైద్యులు రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలు వంటివి చేస్తూ మందులు అందిస్తున్నారు.

## న్యూస్‌రీల్

### నరసాపురం ఎంపీ అభ్యర్థిగా గూడూరి ఉమాబాల



సాక్షి ప్రతినిధి, ఏలూరు: వైఎస్సార్‌సీపీ నరసాపురం ఎంపీ అభ్యర్థిగా న్యాయవాది, పార్టీ పశ్చిమగోదావరి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గుడూరి ఉమాబాలను ఖరారు చేశారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో వెలువడిన 6వ జాబితాలో ఆమెకు అవకాశం కల్పించారు. నరసాపురం లోక్‌సభ స్థానం చరిత్రలో తొలిసారిగా మహిళ పోటీలో నిలవనుంది. అందులోనూ బీసీ మహిళ కావడం విశేషం. సుమారు మూడు దశాబ్దాలుగా ఉమాబాల క్రియాశీలక రాజకీయాల్లో ఉన్నారు. న్యాయవాద విద్యలో గోల్డ్ మెడల్ సాధించిన ఆమె న్యాయవాదిగా ఉంటూనే 1995 నుంచి భీమవరం మున్సిపల్ రాజకీయాల్లో కీలకంగా ఉంటూ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. 2001లో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేశారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీలో జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, డీసీసీ ప్రధాన కార్యదర్శిగా, ఐఎస్‌ఆర్‌సీపీ మహిళా విభాగం జిల్లా కన్వీనర్, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా, ద్వారకాతిరుమల దేవస్థానం పాలకమండలి సభ్యురాలిగా పనిచేసి ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఉన్నారు. జిల్లాలో బీసీ మహిళగా మంచి గుర్తింపుతో పాటు పార్టీ రాజకీయాల్లో చురుగ్గా పనిచేస్తున్న ఆమెకు ఎంపీ అభ్యర్థిగా అవకాశం దక్కింది.

### సజావుగా ఎన్నికల నిర్వహణకు కృషి



కలెక్టర్‌ని కలిసిన ఎస్పీ అజిత

భీమవరం/ భీమవరం (ప్రకాశంచౌక్): రానున్న సాధారణ ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో పనిచేస్తామని జిల్లా ఎస్పీ వి.అజిత అన్నారు. భీమవరం జిల్లా పోలీసు కార్యాలయంలో నూతన ఎస్పీగా శుక్రవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో శాంతి, భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముందుగా ఆమెకు ఏఎస్పీ బి.భీమారావు, డీఎస్పీలు మనోహరాచారి, రాజ్‌కుమార్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిని ఎస్పీ అజిత మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లపై చర్చించారు.

### రేపు రాష్ట్రస్థాయి నృత్య పోటీలు

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు లజపతిరాయ్ పేట రైల్వేస్టేషన్ సమీపంలోని క్షత్రియ సంక్షేమ పరిషత్ భవనంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ఉభయ తెలుగు రాష్ట్రాల కూచిపూడి, జానపద నృత్య పోటీలు నిర్వహించనున్నామని శ్రీ గౌరీ శంకర్ సంగీత నృత్య కళా అకాడమీ ప్రోగ్రామ్ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ క్షత్రియ సంక్షేమ పరిషత్, శ్రీ గౌరీ శంకర్ సంగీత నృత్య కళా అకాడమీ సంయుక్తంగా పాలకొల్లులో తొలిసారిగా రాష్ట్రస్థాయి నృత్య పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. నృత్య అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు అయినాల సూర్యనారాయణమూర్తి (అబ్బు) మాట్లాడుతూ కూచిపూడి, జానపదంలో నాలుగు విభాగాల చొప్పున పోటీలు నిర్వహిస్తామని, ఇప్పటివరకు 400 దరఖాస్తులు వచ్చాయన్నారు. క్షత్రియ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు భూపతిరాజు విశ్వనాథరాజు, డాక్టర్ కేఎస్‌పీఎస్ వర్మ, విన్నకోట వెంకటరమణ పాల్గొన్నారు.

### వేగంగా ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్

భీమవరం (ప్రకాశంచౌక్): పేదలందరికీ ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ వేగవంతం కావాలని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆమె సమీక్షించారు. జిల్లాల్లో 76 వేల ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్లకు అర్హత కలిగి ఉండగా అన్ని డాక్యుమెంట్లతో 55,500 పట్టాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. 61,050 ప్లాట్లకు మ్యాపింగ్ జరిగిందని, 5,550 ప్లాట్లకు మ్యాపింగ్ జరగాల్సి ఉందన్నారు. నిర్దేశిత సమయంలోపు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం కావాలన్నారు.

**అప్రమత్తంగా ఓటర్ల నమోదు**

ఎలక్ట్రోరల్ నమోదు, తొలగింపులపై అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భీమవరం కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ప్రశాంతి, జేసీ ఎస్.రామసుందర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. అనంతరం జిల్లా అధికారులకు కలెక్టర్ ప్రశాంతి ఎన్నికల నిర్వహణపై సూచనలిచ్చారు.



సార్వత్రిక పోరుకు 'సిద్ధం'
ముస్తాబవుతున్న సభా వేదిక

# జన గోదావరి సిద్ధం

- 'సిద్ధం' సభకు పూర్తయిన ఏర్పాట్లు
- ఏలూరులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల శంఖారావం
- 110 ఎకరాల్లో సభా ప్రాంగణం ముస్తాబు
- 50 నియోజకవర్గాల నుంచి లక్షలాది మంది కేడర్ రాక
- 7 ప్రాంతాల్లోని 150 ఎకరాల్లో పార్కింగ్ కేంద్రాలు
- 3,298 మంది పోలీసులతో భారీ బందోబస్తు

వైఎస్సార్‌సీపీ 'సిద్ధం' బహిరంగ సభకు సర్వం సిద్ధమైంది. ఏలూరు వేదికగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. 50 నియోజకవర్గాల నుంచి లక్షలాది మంది నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు తరలిరానున్నారు. ఏలూరు ఆటోనగర్–దెందులూరు సమీపంలోని 110 ఎకరాల సహారా గ్రౌండ్స్‌లో సభా ఏర్పాట్లు పూర్తయ్యాయి.

సాక్షిప్రతినిధి, ఏలూరు : జన జాతరకు.. జన గోదావరి సిద్ధమైంది. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వైఎస్సార్‌సీపీ శ్రేణులకు 'సిద్ధం' సభా వేదికగా శనివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేయనున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరిలో 19, ఉమ్మడి పశ్చిమగోదావరిలో 15, ఉమ్మడి కృష్ణా జిల్లాలో 16 నియోజకవర్గాలు మొత్తం 50 నియోజకవర్గాల నుంచి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు, ముఖ్యనేతలతో పాటు పార్టీ కార్యకర్తలు, పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు, ప్రజలు లక్షలాది మంది సభకు తరలిరానున్నారు. ఏలూరు ఆటోనగర్–దెందులూరు సమీపంలోని సహారా గ్రౌండ్స్‌లో 110 ఎకరాల ప్రాంగణాన్ని బహిరంగ సభ కోసం ముస్తాబు చేస్తున్నారు. ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. పదుల సంఖ్యలో గ్యాలరీలు, సిట్టింగ్ ఏర్పాట్లు చేశారు. సభావేదిక నిర్మాణం, వేదిక ముందు భాగంలో 'ఫ్యాన్' గుర్తులో వాకింగ్‌వే ఏర్పాటుచేశారు. ప్రతి గ్యాలరీలో మంచినీరు, మజ్జిగ అందించేలా ఏర్పాట్లతో పాటు వైద్యసేవలు కూడా అందుబాటులో ఉంచారు. సభా ప్రాంగణం చుట్టూ ఏర్పాటు చేసిన పార్టీ ఫ్లెక్సీలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అలాగే మేం సిద్ధం అంటూ పార్టీ శ్రేణులు భారీగా ఫ్లెక్సీలతో ప్రాంగణాన్ని నింపేశారు. పదుల సంఖ్యలో సీఎం జగన్ భారీ కటౌట్‌లను స్థానిక నేతలు ఏర్పాటు చేస్తున్నారు. సభా ప్రాంగణంలో 15కు పైగా భారీగా ఎల్‌ఈడీ స్క్రీన్‌లను కూడా ఏర్పాటుచేశారు. సభా ప్రాంగణం వెనుక భాగంలో హెలీప్యాడ్ సిద్ధమైంది.

**ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ మిథున్‌రెడ్డి, తలశిల**

శుక్రవారం అధికార యంత్రాంగం, పోలీసులు సీఎం కాన్వాయ్ ట్రయల్‌రన్‌ను నిర్వహించారు. పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, సీఎం ప్రోగ్రామ్స్ కో–ఆర్డినేటర్ తలశిల రఘురాం, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని, ఎమ్మెల్యేలు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, కొఠారు అబ్బయ్యచౌదరి, పుప్పాల వాసుబాబు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, పార్టీ ముఖ్య నేతలు సభా ఏర్పాట్లను పరిశీలించారు.



ఫ్యాన్ గుర్తుతో ఫ్లెక్సీ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ మిథున్‌రెడ్డి, సీఎం ప్రోగ్రామ్స్ కో–ఆర్డినేటర్ తలశిల రఘురాం, మంత్రి కొట్టు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

**కనీవినీ ఎరుగని రీతిలో**

కోస్తాంధ్రలో గతంలో ఎన్నడూ జరగని రీతిలో పార్టీ కేడర్‌తో జరిగే అతిపెద్ద బహిరంగ సభలో సీఎం జగన్ పాల్గొంటారు. 50 నియోజకవర్గాల ఇన్‌చార్జులకు రూట్‌మ్యాప్, పార్కింగ్ వివరాలను పంపి నియోజకవర్గాల వారీగా ఆయా పార్కింగ్ కేంద్రాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. సభా ప్రాంగణంలో బందోబస్తు ఏర్పాట్లను ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్, ఎస్పీ డి.మేరీ ప్రశాంతి పరిశీలించారు.

**భారీ బందోబస్తు**

ఏలూరు టౌన్: సిద్ధం బహిరంగ సభకు భారీ భద్రతా ఏర్పాట్లు చేసినట్టు ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి తెలిపారు. సభా ప్రాంగణం వద్ద శుక్రవారం పోలీస్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సభకు లక్షలాది మంది రానున్నారని అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఏలూరు జాతీయ రహదారి పక్కన సభ నిర్వహిస్తుండటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. మొత్తం 3,298 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది సేవలను వినియోగిస్తున్నామన్నారు. అదనపు ఎస్పీలు–7, డీఎస్పీలు–23, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు–78, ఆర్‌ఎస్సైలు–197, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్సైలు–478, కానిస్టేబుళ్లు–1,119, మహిళా కానిస్టేబుళ్లు–199, హోంగార్డులు–80, మహిళా హోంగార్డులు–60, ఏఆర్ సిబ్బంది –167, స్పెషల్ పార్టీ సిబ్బంది–164 మందితో పాటు అదనంగా మరికొందరిని రిజర్వులో ఉంచామన్నారు. ఏఎస్పీ స్వరూపరాణి, ఎస్‌ఈబీ అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి షెడ్యూల్

- మధ్యాహ్నం 3.20 గంటలకు దెందులూరులోని హెలీప్యాడ్‌కు సీఎం జగన్ చేరుకుంటారు.
- 3.25 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి 3.30 గంటలకు సభా ప్రాంగణానికి చేరుకుంటారు.
- 3.30 గంటల నుంచి 4.45 గంటల వరకు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.
- 4.50 గంటలకు అక్కడ నుంచి తిరుగు ప్రయాణమవుతారు.
- 4.55 గంటలకు హెలీప్యాడ్‌కు చేరుకుంటారు.
- సాయంత్రం 5 గంటలకు హెలీప్యాడ్ నుంచి తాడేపల్లికి తిరుగు పయనమవుతారు.



భారీ ఎల్‌ఈడీ స్క్రీన్

### ఏలూరు ముస్తాబు

సభా ప్రాంగణంతో పాటు ఏలూరు నగరం, దెందులూరు జాతీయ రహదారి 'సిద్ధం' సభకు ముస్తాబైంది. వైఎస్సార్‌సీపీ జెండాలు, పార్టీ ఫ్లెక్సీలు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కటౌట్‌లను భారీగా ఏర్పాటు చేయడంతో రాజకీయ సందడి వాతావరణం నెలకొంది.



ఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ మేరీ ప్రశాంతితో మాట్లాడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్సీ తలశిల

### భారీ భద్రతా ఏర్పాట్లు

ఏలూరు టౌన్: సిద్ధం ఎన్నికల సన్నాహక సభకు అనూహ్య స్పందన రావటంతో భారీ ఎత్తున భద్రతా చర్యలు, ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సభను సూపర్ సక్సెస్ చేసేందుకు వైఎస్సార్‌సీపీ పార్టీ నేతలు, క్యాడర్ సమరోత్సాహంతో ఉండగా, అంతేస్థాయి బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ నేతృత్వంలో సభా ప్రాంగణం, ట్రాఫిక్ ఆంక్షలు, ప్రజలకు సౌకర్యాలపై ఆరా తీశారు. ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి, పోలీస్ ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.



భద్రతా ఏర్పాట్లు చేస్తున్న పోలీసు సిబ్బంది

### సిద్ధం.. చరిత్రాత్మకం



సిద్ధం సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ఏలూరులో నిర్వహించనున్న సిద్ధం సభ చారిత్రాత్మకంగా నిలవనుందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం తణుకులోని క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఏలూరులో సిద్ధం సభ ద్వారా ఉమ్మడి కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించి సీఎం జగన్ ఎన్నికల శంఖారావం పూరించనున్నారన్నారు. వైఎస్సార్ సీపీ శ్రేణులకు సూచనలు చేయడంతో పాటు రాష్ట్రంలో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులపై ప్రత్యేకంగా ప్రస్తావిస్తారన్నారు. మూడు ఉమ్మడి జిల్లాల నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరానున్నారన్నారు. అనంతరం సిద్ధం సభ పోస్టర్లను మంత్రి కారుమూరి ఆవిష్కరించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య పాల్గొన్నారు.

# మహిళా సాధికారత సీఎం జగన్‌కే సాధ్యం

- డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ
- 1,020 మందికి టిడ్కో ఇళ్ల అందజేత





తాడేపల్లిగూడెంలో టిడ్కో లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందిస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, హాజరైన లబ్ధిదారులు

తాడేపల్లిగూడెం అర్బన్/పెంటపాడు: రాష్ట్రంలో మహిళా సాధికారత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే సాధ్యమని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. తాడేపల్లిగూడెంలోని బలుసులమ్మ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం 1,120 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ సీఎం కొట్టు లబ్ధిదారులకు గృహ పత్రాలు, ఇంటి తాళాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ 14 ఏళ్ల పాలనలో చంద్రబాబు ప్రజలను మోసం చేశారన్నారు. పేదవాడికి ఒక్క సెంటు భూమి కూడా ఇవ్వకుండా మభ్యపెట్టారని, దోచుకో..దాచుకో రీతిలో రాష్ట్రాభివృద్ధిని గాలికి వదిలేశారని మండిపడ్డారు. అటువంటి టీడీపీ, జనసేనలను నమ్ముకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలను నట్టేట ముంచడం ఖాయమన్నారు. గత టీడీపీ హయాంలో కాంట్రాక్ట్ ఏజెన్సీలతో చంద్రబాబు కుమ్మక్కయ్యారని, ఎక్కడి పనులు అక్కడే ఉండగా టిడ్కో గృహాల్లో లబ్ధిదారులు ఎలా జీవనం సాగిస్తారని ప్రశ్నించారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత జగనన్న ఇళ్లతో పాటు టిడ్కో సముదాయాల వద్ద అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తిచేసి ప్రజలకు అందిస్తున్న సంగతిని గుర్తుచేశారు. తాడేపల్లిగూడెం, పాలకొల్లు, తణుకు తదితర ప్రాంతాలలో టిడ్కో గృహాలు పూర్తి చేయడంపై సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లగా 2019లోనే రూ.100 కోట్లు విడుదల చేశారన్నారు. తాడేపల్లిగూడెంలో మొదటి విడతగా 2,272 మందికి, రెండో విడతలో 960 మందికి, తాజాగా 1,120 మందికి మొత్తంగా 4,256 మందికి టిడ్కో పట్టాలు అందించామన్నారు.

**చంద్రబాబువి మాయమాటలు**

ఇంటి పట్టాలతో పాటు మహిళల కోసం వైఎస్సార్ ఆసరా, చేయూత, విద్యాదీవెన, కార్పొరేట్ వైద్యం, పింఛన్లు, రేషన్ ఇలా పలు పథకాలు అమలు చేస్తున్నారన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా ప్రజల చెంతకు పాలన చేరువ చేశారన్నారు. ప్రజలకిచ్చిన అన్ని హామీలూ అమలు చేసే జగనన్న కావాలో.. మాయమాటలు చెప్పే చంద్రబాబు, పవన్ కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వాన్ని నిలదీయలేని పవన్‌కు ఓటేస్తే అధోగతి పాలవుతామని, అందరూ ఆలోచించుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్, పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండుబోగుల నాగు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కరరావు, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొలుకులూరి ధర్మరాజు, బోణం విజయనిర్మల, యూత్ లీడర్ కొట్టు విశాల్, పచ్చమట్ల సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పాలకొల్లు అర్బన్ : పాలకొల్లు – భీమవరం జాతీయ రహదారిలో లంకలకోడేరు మలుపు వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామానికి చెందిన గంధం పుల్లేశ్వర రావు (32) ఆగర్తిపాలెంలో ఒక రొయ్యల కంపెనీలో పని చేస్తున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున మోటార్‌సైకిల్‌పై ఆకివీడు వెళ్తుండగా మంచుకారణంగా బండరాయిని గుద్ది పక్కనే ఉన్న పంటబోదెలోకి దొర్లిపోయాడు. అయితే అతడిని ఎవరూ గుర్తించకపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు తండ్రి వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### వివాహిత ఆత్మహత్య

భీమవరం : మండలంలోని రాయలంలో ఓ వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు డి.రాజేశ్వరి (32) తన భర్త నుంచి విడిపోయి రాయలంలో నివాసం ఉంటుంది. పిల్లలు తండ్రి వద్ద ఉంటున్నారు. కొన్ని రోజులుగా ఆమె ఇంటి నుంచి బయటకు రాక పోవడంతో ఇంటి యజమాని కిటికీలోంచి చూడగా ఫ్యాన్‌కు ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించింది. మృతురాలి తండ్రి వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేశారు.


## దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్

విశాఖపట్నం మరియు హైదరాబాద్ కు సమీపంలో ఉన్న బల్క్ డ్రగ్ పరిశ్రమ ప్రొడక్షన్ విభాగంలో పనిచేయుటకు ఈ క్రింది అర్హతలు, శారీరక దారుఢ్యం మరియు మంచి ఆరోగ్యం గల అభ్యర్థులు కావలెను.

**2021 to 2023 PASSED CANDIDATES**

| Job Title | Qualification | Age | Stipend (P.M) |
|---|---|---|---|
| Trainee Supervisor / Graduate Apprentice | B.Sc. Chemistry | 21-25 yrs | Rs. 18,000/- |
| | B.Pharmacy B.Tech (Chemical) | 21-25 yrs | Rs. 20,000/- |
| | M.Sc. (Organic Chemistry/ Analytical Chemistry) | 21-25 yrs | Rs. 22,000/- |
| | M.Pharmacy (QA&RA) | 21-25 yrs | Rs. 24,000/- |

గమనిక : పైన తెలిపిన కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికేట్స్ మరియు జిరాక్స్ కాపీలను తీసుకొని ఈ క్రింది ప్రదేశాలలో జరుగు ఇంటర్వ్యూకు హాజరు కాగలరు. ఎంపిక కాబడిన అభ్యర్థులు షిఫ్ట్‌లలో పనిచేయవలసి ఉంటుంది.

| | |
|---|---|
| 05-02-2024 | SIR CR REDDY COLLEGE OF PHARMACEUTICALS SCIENCES (VENUE TRAINING AND PLACEMENT CELL) ELURU |
| 06-02-2024 | SRI SAI DEGREE COLLEGE, NEAR VIJAYA GRAND RESTAURANT, PAPARAO PETROL BUNK OPP STREET TANUKU |
| 07-02-2024 | DR. CSN DEGREE & PG COLLEGE BHIMAVARAM |
| 08-02-2024 | BRR &GKR CHAMBERS DEGREE COLLEGE PALAKOLLU |

**INTERVIEW TIME : 9.00 AM - 2.00 PM**

MALE CANDIDATES ONLY

సదుపాయములు : 1. బ్యాచిలర్స్‌కు ఉచిత వసతి 2) ఉచిత యూనిఫామ్ 3) అర్హులైన వారికి PF, ESI ఇవ్వబడును 5) భోజనం ఖర్చులో రాయితీ



## సాక్షి క్లాసిఫైడ్స్

**Education**

■ One Sitting Degree, PG, B.Tech, M.Tech, MBA, MCA, B.Sc Nursing, ANM, GNM, Pharmacy. Contact: 81435 83986 [L-806356]

**HOUSE FOR SALE**

■ ఏలూరు, శనివారపుపేట, దుగ్గిరాల మెయిన్‌రోడ్డుకి అతిసమీపంలో నూతనంగా నిర్మించుచున్న ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ ఈస్ట్/వెస్ట్ అమ్మకమునకు కలవు. సంప్ర: 99488 47689, 95535 11126. [P-434]

**Services**

**SERVICES**

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆: 81252 89766, 73966 71666 [R-6587]

**GOLD FINANCE**

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 945 945 3338 [G-824549]

**BUSINESS OFFER**

■ కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్టును అందిస్తుంది.వ్యక్తిగత,విద్య,టేక్ఓవర్ అగ్రికల్చర్ ఏజెంట్‌కావలెను.DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు, ఖర్చులు, ✆ 9773917835. [T-1261198]

**Wanted**

■ బిషలరి వాటర్ ఏజెన్సీ భీమవరంలో పనిచేయుటకు TATA A/c లకి డ్రైవర్స్ కావలెను. భీమవరం సంప్రదించండి: 99482 31707 [P-447]

■ వరల్డ్‌వైడ్‌గా డెవలప్ అవుతున్న మా WNI కంపెనీలో వర్క్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. Wfh చేస్తూ నెలకు 20,000 పైగా సంపాదన.సంప్ర ✆ 70132 84875 [B-655]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 91777 36926. [M-1233769]

■ న్యూఢిల్లీలో ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబంలో 1 సం వయస్సు గల బాబును చూసుకోవడానికి కేర్ టేకర్ కావలెను. వసతి భోజనం కలదు. ✆ 93969 71848. [O-759040]

■ డైరెక్ట్ జాబ్ జీతం: 18–30 వేల వరకు, ఫ్రీ రూం+భోజనం ఇచ్చి మహిళలు/పురుషులకు జాబ్స్. ఏజెంట్లు కావలెను. (1 మనిషికి 5000/- కమీషన్). ఫోన్: 8886733005. [HA-10848]

■ హైదరాబాద్‌హాస్టల్‌లో పని చేయుటకు వంట మాస్టర్ ఫ్యామిలీ, టిఫిన్ మాస్టర్ ఫ్యామిలీ, కటింగ్ మాస్టర్ ఫ్యామిలి & సర్వీసు బాయ్స్ కావలెను. మంచి జీతం+భోజనం+వసతి సంప్ర: 9949633117. [H-787927]

■ శ్రీపాండురంగ మెగా ఐస్ క్రీమ్ పార్లర్ (జ్యూస్ షాప్)లో ప.గో.జిల్లా, పాలకొల్లు A.P. లో పనికి హెల్పర్స్ యువకులు కావలెను. జీతం+వసతి+భోజనం+టిఫిన్+టీ ఫ్రీ. ఫోన్: 9346621376. [HA-1167]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ: 18K. ఫోన్: 9160900024/9640400073. [HA-1168]

■ రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ:జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 92814 52838, 63010 53690 [B-1203971]

■ తణుకు పరిసర ప్రాంతల వారికి ప్రాధాన్యత: షోరూం మేనేజర్లు కావలెను.(పురుషులు) 2సం॥ అనుభవం ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్ ట్రైనింగ్ తరువాత ఇవ్వబడును. ఒక సం॥ అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్ (MS Office, MS Excel) కావలెను జీతం+ఇన్సెంటివ్ ఇవ్వబడును. సంప్ర: 98495 62666, 96031 37879 [P-779470]

**గమనిక**

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


**సంక్షేమ శకం**



### మా కుటుంబానికి ఎంతో మేలు



జగన్ బాబు అధికారంలోకి వచ్చాక నా భర్తకు వచ్చే పింఛన్‌ను ఇంటి వద్దే అందిస్తున్నారు. అలాగే నా భర్తకు రైతుకు భరోసా అందిస్తున్నారు. నాకు వైఎస్సార్ ఆసరా పథకంలో నాలుగు విడతలుగా ఒక్కో విడతకు రూ.6వేల నగదును జమ చేశారు. వైఎస్సార్ చేయూతతో రూ.18 వేలు ప్రతి ఏటా అందించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఈ ప్రభుత్వం మాలాంటి వృద్ధులకు సాయం చేస్తుంది.

– బాలం లక్ష్మి రాజ్యం, తూర్పుపాలెం

### కష్టకాలంలో ఆదుకున్నారు



సీఎం జగన్ వైఎస్సార్ ఆసరాతో ప్రజలను కష్టకాలంలో ఆదుకున్నారు. కరోనా వంటి కష్ట సమయంలోనూ నాకు ప్రతి ఏటా రూ.19 వేలు రుణ మాఫీ అందించారు. ఈ సొమ్ముతో కుటుంబ అవసరాలు తీరాయి. కష్ట సమయంలో ఆదుకున్న సీఎం జగన్ మేలును మరువలేం. సీఎం జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి మాటను నిలుపుకున్నారు

– మానుకొండ రత్నకుమారి పెనుమంచిలి

### అమ్మఒడితో ఫీజుల బెంగ లేదు



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక తీసుకొచ్చిన అమ్మ ఒడి పథకంతో పిల్లల ఫీజుల బెంగ తీరింది. అలాగే అర్హత ఉంటే సంక్షేమ ఫలాలు అందరికీ వర్తిస్తున్నాయి. నాకు వైఎస్సార్ ఆసరా రుణమాఫీ కింద ప్రతి ఏటా రూ.11700 జమ చేశారు. గత ప్రభుత్వంలో కేవలం పసుపు కుంకుమలతో చేతులు దులుపుకున్నారు. సీఎం జగన్ ప్రభుత్వ పథకాలతో మహిళలకు అండగా నిలుస్తున్నారు.

– వెలగల సుజాత లక్ష్మి, నెగ్గిపూడి

# ఆశలు నెరవేర్చిన ఆసరా



పెనుగొండ : తూర్పుపాలెంలో వైఎస్సార్ ఆసరా.. మనసారాకు హాజరైన మహిళలు



మొగల్తూరు : ఆసరా సభకు హాజరైన మహిళలు

మహిళల ఆశలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆసరాతో నెరవేర్చారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో మహిళల కష్టాలను చూసి చలించిన సీఎం వైఎస్ జగన్ అప్పటివరకూ ఉన్న రుణాలను నాలుగు విడతల్లో మాఫీ చేస్తానని ప్రకటించారు. ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు విడతల్లో సొమ్మును నేరుగా డ్వాక్రా మహిళల ఖాతాలను జమ చేశారు. కరోనా కష్టకాలంలో కూడా సొమ్ము చేతికి అందించడంతో లబ్ధిదారులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలును మర్చిపోలేమని వైఎస్సార్ ఆసరా సభల్లో పేర్కొంటున్నారు. శుక్రవారం నరసాపురం నియోజకవర్గంలో నరసాపురం పట్టణం, మొగల్తూరు, గోపాలపురం నియోజకవర్గంలోని ద్వారకాతిరుమలలో వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించారు.

– నరసాపురం/మొగల్తూరు/ద్వారకాతిరుమల

మహిళా సాధికారతకు కృషి చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి పథకాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పేరుపై ఇచ్చేలా చర్యలు తీసుకున్నారని అన్నారు.

( శుక్రవారం ద్వారకాతిరుమల మండలంలో నిర్వహించిన ఆసరా కార్యక్రమంలో)



ద్వారకాతిరుమల : ఆసరా సంబరాల్లో మహిళలకు మెగా చెక్కును అందజేస్తున్న రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత

సామాజికంగా, ఆర్థికంగా మహిళలను అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని పథకాలన్నీ రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అందిస్తున్నారని మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు చెప్పారు.

(శుక్రవారం ఆచంట మండలంలో నిర్వహించిన ఆసరా కార్యక్రమంలో)



పెనుగొండ : తూర్పుపాలెంలో డ్వాక్రా రుణమాఫీ చెక్కు అందిస్తున్న శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

నరసాపురం నియోజకవర్గంలో 3,787 డ్వాక్రా గ్రూపులకు రూ.154.28 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గత టీడీపీ ప్రభుత్వం ఆ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు డ్వాక్రా మహిళలను రుణమాఫీ అంటూ మోసం చేశారని గుర్తు చేశారు.

(శుక్రవారం నరసాపురం పట్టణంలో నిర్వహించిన ఆసరా కార్యక్రమంలో)





నరసాపురం : వైఎస్సార్ ఆసరా చెక్కు అందిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

### కుటుంబ అవసరాలకు ఉపయోగం



వైఎస్సార్ ఆసరా నా కుటుంబ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడింది. నాలుగు విడతల్లో నాకు రూ. 50 వేల రుణ మాఫీ నగదు జమైంది. ఆర్థిక పరిస్థితులు భాగోలేని సమయంలో కుటుంబం గడుపుకోవడానికి ఈ సొమ్ము ఉపయోగపడింది. జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాను.

– చవటపల్లి నాగలక్ష్మి, గొల్లగూడెం

### ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ



డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానని ఆనాడు చంద్రబాబునాయుడు నమ్మించి మోసం చేశాడు. కానీ జగనన్న అలా కాకుండా ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో రుణమాఫీ చేశారు. నా ఖాతాలో ఆసరా సొమ్ము రూ. 45 వేలు జమైంది. కుటుంబ అవసరాలకు ఆ నగదు ఎంతగానో ఉపయోగపడింది.

– బంటుమిల్లి నాగలక్ష్మి, సత్తెన్నగూడెం

## క్రీడాస్ఫూర్తిని నింపడానికే ‘ఆడుదాం ఆంధ్ర’

భీమవరం: రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా యువకుల్లో మంచి క్రీడా స్ఫూర్తిని నింపాలన్నదే ఆశయమని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. శుక్రవారం భీమవరం డీఎన్నార్ కళాశాలలో గన్నాబత్తుల క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు జిల్లా స్థాయి ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యతో పాటు క్రీడలు కూడా చాలా అవసరం విద్యార్థులంతా క్రీడలను అలవాటుగా చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆడుదాం ఆంధ్ర క్రీడల పోటీల్లో జిల్లా స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో కూడా పతకాలు సాధించాలని క్రీడాకారులకు . గ్రామ, వార్డు సచివాలయం స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో క్రీడాకారులు మంచి ప్రతిభ కనబర్చారని ఇదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో కూడా జిల్లాకు పతకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖోఖో, కబాడీ క్రీడా పోటీల్లో ఒక్కో క్రీడకు పురుషులు, మహిళలకు ప్రథమ, తృతీయ, ద్వితీయ బహుమతులుగా 30 టీమ్‌లకు ట్రోఫీలు, ప్రశంసా పత్రాలను కలెక్టర్ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డితో కలిసి అందజేశారు. డీఎన్నార్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు, ఆర్డీఓ కె.శ్రీనివాసులురాజు, ట్రైనీ కలెక్టర్ కానాల సంగీత్ మథుర్, డీఎల్‌డీఓ ఏవీఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

## చిత్తడి నేలల పరిరక్షణ అందరి బాధ్యత

కైకలూరు: చిత్తడి నేలల పరిరక్షణ అందరి బాధ్యతగా భావించాలని ఏలూరు అటవీ శాఖ రేంజర్ ఎస్‌వీవీ. కుమార్, రాష్ట్ర జీవ వైవిధ్య మండలి కో–ఆర్డినేటర్ ఎల్.వరలక్ష్మి చెప్పారు. అంతర్జాతీయ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా కైకలూరు జీవ వైవిధ్య మండలి చైర్‌పర్సన్, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి అధ్యక్షతన శుక్రవారం ఏఎంసీ కల్యాణ మండపంలో జీవ వైవిధ్య మండలి, అటవీశాఖ, జూలజికల్, బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. రేంజర్ కుమార్ మాట్లాడుతూ చిత్తడి నేలల పరిరక్షణకు వెట్ ల్యాండ్ మిత్రాలను అటవీశాఖ ఏర్పాటు చేసిందని చెప్పారు. కొల్లేరు పరివాహక ప్రాంతాల్లో 1062 ప్రాంతాలను చిత్తడి నేలల స్వభావ ప్రాంతాలుగా గుర్తించామన్నారు. చిత్తడి నేలల పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నామన్నారు. కో–ఆర్డనేటర్ వరలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో జీవ వైవిధ్య మండలి ద్వారా వివిధ గ్రామాల్లో 14157 కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 73 కమిటీలు పనిచేస్తున్నాయన్నారు. అనంతరం వెట్ ల్యాండ్ ఈకోసిస్టం పుస్తకాన్ని అందరూ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా శాస్త్రవేత్తలు డాక్టర్ ఎల్.రసింగం, డాక్టర్ ఎస్‌కే రెహనుమా సుల్తాన్, సర్పంచ్ నవరత్నకుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు కురేళ్ళ బేబీ, బొటానికల్ సైంటిస్ట్ స్వర్ణలత, జీవ వైద్య మండలి కో–ఆర్డినేటర్ ఏసుపాదం పాల్గొన్నారు.



ఎకోసిస్టమ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

### అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం పట్టివేత

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరంలో అక్రమంగా నిల్వ చేసిన 20 క్వింటాల రేషన్ బియ్యన్ని శుక్రవారం విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియాలోని షేక్ ఇర్ఫాన్ షాపులో కాళ్ల మండలం జక్కరం గ్రామానికి చెందిన అద్దేపల్లి వెంకట మోహన్‌కు చెందిన 20 క్వింటాళ్ళ రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేసినట్లు గుర్తించారు. భీమవరం పరిసర ప్రాంతాలలో లబ్ధిదారుల నుంచి కిలో రూ 12 లకు కొనుగోలు చేసి తాడినాడ గ్రామానికి చెందిన పాముల లాజర్‌నకు ఎక్కువ రేటుకు అమ్ముతున్నట్లు వారి విచారణలో తెలింది. ఈ తనిఖీల్లో పట్టుబడిన బియ్యం విలువ రూ.80,000 ఉంటుందని విజిలెన్స్ ఎస్సై రంజిత్ కుమార్, విజిలెన్స్ తహసీల్దార్ కన్యాకుమారి తెలిపారు. బియ్యం సీజ్ చేసి అద్దేపల్లి వెంకట మోహన్, పాముల లాజర్‌పై కేసు నమోదు చేశారు. అలాగే పట్టణంలోని ఓ రేషన్ షాపుతో పాటు ఓ ఎండీయూ వాహనాన్ని తనిఖీ చేయగా వ్యత్యాసాలు గుర్తించి కేసు నమోదు చేశారు.



అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

### రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

పోడూరు: మండలంలోని కవిటం సెంటర్ వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పోడూరు గ్రామానికి చెందిన పోడూరి వీరాస్వామి (70) మరణించాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పోడూరు గ్రామానికి చెందిన వీరాస్వామి మార్టేరు నుండి కవిటం వైపు ద్విచక్రవాహనంపై వస్తుండగా ఎదురుగా పల్సర్ వాహనం పై వస్తున్న యువకులు వీరాస్వామి వాహనాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో వీరాస్వామి అక్కడికక్కడే మృతి చెందగా, ముగ్గురు యువకులకు గాయాలయ్యాయి. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.రామ్‌కుమార్ తెలిపారు.

### బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నూజివీడు: పట్టణంలోని శ్రీ సారథి ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన జేఎన్‌టీయూ–కే సెంట్రల్ జోన్ అంతర్ కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ శుక్రవారంతో ముగిసింది. పురుషుల విభాగంలో మైలవరానికి చెందిన లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల జట్టు ప్రథమ స్థానంలోనూ, విజయవాడకు చెందిన ఎస్‌ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాల ద్వితీయ స్థానంలోనూ, తృతీయ స్థానంలో గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ, గుంటూరు చలపతి ఇంజినీరింగ్ కాలేజీలు సంయుక్తంగా నిలిచాయి. మహిళల విభాగంలో గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ ప్రథమ స్థానంలోనూ, నూజివీడుకు చెందిన సారథి ఇంజినీరింగ్ కాలేజీ ద్వితీయ స్థానంలోనూ, ఏలూరుకు చెందిన శ్రీరామచంద్ర ఇంజినీరింగ్ కాలేజీ తృతీయస్థానంలో నిలిచాయి. సెలక్షన్ కమిటీ చైర్మన్ శ్యామ్‌కుమార్, పరిశీలకులు ఎం.శివశంకర్ పర్యవేక్షణలో నిర్వహించారు.


**TADEPALLIGUDEM MUNICIPALITY**
**E-PROCUREMENT TENDER NOTICE**

Roc.No.2422/E1/2023-24 Dated:03.02.2024

| Sl No. | Name of the Work | Name of the Grant | Estimate Value (Rs in Lakhs) | Bid Downloading Start Date | Last Date for Receipt of Bids |
|---|---|---|---|---|---|
| 1. | Civil,Water Supply&Electrical works-17 Nos | General Founds | 98.23 | 03.02.2024 | 12.02.2024 |

Full details can be had from the Municipal Engineering Department during working hours or visit web site https://tender.apeprocurement.gov.in

Commissioner
Tadepalligudem Municipality



ఆర్.ఓ.సి.నం.04/2024/ఇ1 తేది.01-02-2024

**ఆకివీడు నగర పంచాయితి**

ఆకివీడు నగర పంచాయితి పరిధిలో షార్టు టెండరు నోటీసు నెం.61 to 67/Akvd/GGMP/2023-24/E1 లోని గడప గడపకు మన ప్రభుత్వం నిధులు నుండి 7 పనులు చేయుటకు అంచనా మొత్తం రూ.31.00 లక్షలకు గాను ఇ–ప్రొక్యూరుమెంట్ ద్వారా తేది.02-02-2024 నుండి 08-02-2024 వరకు జి.వో.యం.ఎస్.నెం.94 లేదా దానిపై ఇతర అనుబంధ జి.వో.ల ప్రకారం రిజిస్ట్రరు కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరబడుచున్నవి. మిగిలిన వివరములు ఇ-ప్రొక్యూరుమెంట్ మార్కెట్ www.tender.apeprocurement.gov.in ద్వారా మున్సిపల్ కమీషనర్, ఆకివీడు నగర పంచాయితి, పశ్చిమ గోదావరి జిల్లా. (ఫోన్/ఫ్యాక్స్/సెల్ నెం.08816-252648/95020 60500) వారిని సంప్రదించగలరు.

మున్సిపల్ కమీషనర్
ఆకివీడు నగర పంచాయితీ



FORM -16
[See Rule 48 of the Second Schedule to the Income Tax Act, 1961]

**OFFICE OF THE RECOVERY OFFICER**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhavan, Dabagardens, Visakhapatnam-530020.

**ORDER OF ATTACHMENT OF IMMOVABLE PROPERTY**
in
**R.P.No. 926 of 2018 In O.A.No. 1079 of 2016**

Between:
Bank of Baroda, Palakol Branch, West Godavari District ... Certificate Holder / Applicant
And
M/s. Satya Krishna Trading Co. & Others ... Certificate Debtors / Defendants

To
(CDR 1) M/s. Satya Krishna Trading Co., rep.by its Managing Partner : Sri Bonam Sri Rama Krishna, D.No.327, Rangamannapeta, Palakol - 534260, W.G. District.,
(CDR 2) Sri Bonam Sri Rama Krishna, S/o. Surya Prakash Rao, D.No. 1-85, Panchayati Street, Burugupalli Village, Yelamanchili Mandal.
(CDR 3) Sri Bonam Kusuma Harnath Babu, D.No.2-22, Burugupalli Village, Yelamanchili Mandal.
(CDR 4) Sri Vadireddy Narasimha Rao, D.No.43-4-30/1, Near Gandhi Bomma Centre, Palakol, W.G. District.
(CDR 5) Sri Vadireddy Veera Mani Pallavi, D.No.43-4-30/1, Near Gandhi Bomma Centre, Palakol, W.G. District.
(CDR 6) M/s. Satteswara Industries, rep.by its Propriator: Sri A.V. R. Naidu, D.No.2-50/K/202, Brindavan Colony, Nizampet Road, Hyderabad.

Whereas you the above said Certificate Debtor have failed to pay the sum of Rs.3,82,49,810/- minus Rs.2,20,00,000/- (realized by bank stated supra) with future interest @ 14.85% p.a. with monthly rests from 27.12.2016 and also other costs payable by you in respect of Recovery Certificate dated 22.03.2018 in OA No.1079 of 2016 issued by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam and sent to the undersigned to be recovered from the Certificate Debtors.

It is ordered that you, the said Certificate Debtors, are hereby prohibited and restrained until further order of the undersigned, from transferring or charging the under mentioned properties in any way and that all persons be, and that they are hereby prohibited from taking any benefit under such transfer or charge.

**SPECIFICATION OF THE PROPERTY : SCHEDULE - E**

Site of an extent of 102 sq.yards appurtenant to building bearing D.No.43-4-30/7 in R.S. No.210, Main Road, beside Enugula Meda, Palakollu, West Godavari District and Bounded as Follows: East : Property of Smt. Malati, South: Building of Smt. V.V. Mani Pallavi i.e. Item -1 of mortgaged property, West : Property of V.V. Mani Pallavi & Narasimha Rao, North: Property of K. Venkateswara Rao & Mrs. Malathi.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on 02nd February, 2024)

(B.N.S.V.S.K. BANGARRAJU)
RECOVERY OFFICER
Debts Recovery Tribunal , Visakhapatnam

# అందరి ఆరోగ్యం.. జగనన్న ధ్యేయం


అత్తిలి: ఉరదాళ్లపాలెంలో 2వ విడత జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచ్, తదితరులు


తాడేపల్లిగూడెం రూరల్: ఎల్.అగ్రహారం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ సంపత్‌కుమార్

**తాడేపల్లిగూడెం రూరల్:** అందరి ఆరోగ్యం... జగనన్న ధ్యేయమని ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్.అగ్రహారం సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సంపత్‌కుమార్ మాట్లాడుతూ గ్రామ ఆరోగ్య కేంద్రాల ద్వారా స్థానికంగానే వైద్యం అందుబాటులోకి తెచ్చారన్నారు. అలాగే ఉన్నతమైన వైద్యాన్ని జగనన్న ఆరోగ్య శిబిరాల ద్వారా పొందవచ్చన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. అనంతరం వైద్యులు రూపాదేవి, ఎస్‌కే.ఉన్నీసా బేగం, సాంబశివరావు వైద్య సేవలందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మార్లపూడి సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జడ్డు హరిబాబు, సొసైటీ డైరెక్టర్ నీలపాల రామన్న, గ్రామ పార్టీ నాయకులు శీలంశెట్టి బాలాజీ, కొత్తపల్లి ప్రసాద్, సీహెచ్‌వో కే.సూర్యకాంతం, హెల్త్ విజిటర్ వేదమణి, హెల్త్ సెక్రటరీ లక్ష్మణ్, ఎంఎల్‌హెచ్‌పీ డివి.ప్రియాంక, ఏఎన్‌ఎం ఎస్.గంగాదేవి, హెల్త్ అసిస్టెంట్ రాధాకృష్ణ, ఆశా వర్కర్ పి.సత్యవతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

**ఇరగవరం:** జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమని సర్పంచ్ సత్తి అలేఖ్య తెలిపారు. ఇరగవరం మండలం ఐనపర్రు గ్రామంలో 2వ విడత జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం శుక్రవారం జరిగింది. వైద్యులు నిమ్మల సత్యనారాయణ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ క్రాంతిరెడ్డి, డాక్టర్ దుర్గా భవానిలు రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు అందజేశారు. శిబిరానికి హాజరైన 329 మందికి వైద్యపరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, ఎంపీటీసీ సత్తి లీలా ప్రసన్న, సత్తి వెంకటరెడ్డి, ఎంపీడీవో పి నర్సింహమూర్తి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

### జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**అత్తిలి:** ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 2వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ శింగంశెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అత్తిలి మండలం ఉరదాళ్లపాలెం సచివాలయం వద్ద 2వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వైద్యశిబిరంలో 311 సాధారణ పరీక్షలు, 35 మందికి మానసిక వైద్య సేవలు, 21 మందికి ఎముకల వైద్యసేవలు, 44 మందికి కంటి పరీక్షలు చేశారు. వైద్యులు డాక్టర్ కె నాగరాజు, డాక్టర్ ఎల్ సాయిబాలాజీ, డాక్టర్ వరుణ్‌రెడ్డి వైద్యపరీక్షలు జరిపారు. కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సుధాదేవ పర్యవేక్షించారు. కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ వీవీవీఎస్ రామారావు, కంటి టెక్నీషియన్ ఎస్ రామిరెడ్డి, సీహెచ్‌ఓ పి మురళి, హెచ్‌వీ పి అమ్మాజీ, ఎంపీహెచ్‌ఏ మేల్ జెఎస్ గనిరాజు, ఎంఎల్‌హెచ్‌పీ ఎం శాంతరాజు, ఏఎన్‌ఎం రత్నస్వరూప, టి నాగేశ్వరరావు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### జగనన్న ఆరోగ్య సురక్షలో 354 మంది వైద్య పరీక్షలు

**తణుకు టౌన్:** తణుకు రూరల్ మండలం ముద్దాపురం గ్రామంలో నిర్వహించిన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 354 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఈవోపీఆర్‌డీ ఏఎస్ రామకోటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ముద్దాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత వైద్య శిబిరంలో సాధారణ వైద్యులతో పాటు స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 172మంది మహిళలు, 182 మంది పురుషులు హాజరైనట్లు తెలిపారు. 41 మంది పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసినట్లు తెలిపారు. 93 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కే కీర్తి, డాక్టర్ డీ రమేష్, ఉమాశంకర్, సంహిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మజ్జి పద్మ, ఎంపీటీసీ కామన కృష్ణవేణి, తుమ్మగంటి నాగ సత్యనారాయణ, గారపాటి భాగ్యలక్ష్మీ , గ్రామ కార్యదర్శి పీ శ్రీనివాస్, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

## సిద్ధం.. సభకు తరలిరావాలి


ఎల్.అగ్రహారం గ్రామంలో పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ సంపత్‌కుమార్

**తాడేపల్లిగూడెం రూరల్:** దెందులూరు సహారా గ్రౌండ్స్‌లో శనివారం జరగనున్న సిద్ధం సభకు ప్రజలు తరలిరావాలని ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఎల్.అగ్రహారం, పుల్లాయగూడెం, జగన్నాథపురం,మాధవరం, అప్పారావుపేట, కృష్ణాయపాలెం, నవాబుపాలెం తదితర గ్రామాల్లో పర్యటించి, ప్రజల్ని సిద్ధం సభకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడుతూ వేలాదిగా ప్రజలు తరలివచ్చి, సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలన్నారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జడ్డు హరిబాబు, ఎంపీటీసీ మార్లపూడి సుబ్బారావు, సొసైటీ డైరెక్టర్ నీలపాల రామన్న తదితరులు ఉన్నారు.

## ద్వారకాతిరుమలకు భక్తుల పాదయాత్ర

**కాళ్ల:** ఏలూరుపాడు గ్రామం గోవింద నామ స్మరణతో మార్మోగింది. శివ కేశవ హిందూ ధర్మం సంస్థ ఆధ్వర్యాన సుమారు 270 మంది భక్తులు కాళ్ల మండలం ఏలూరుపాడు నుంచి పాదయాత్రగా ద్వారకాతిరుమలకు శుక్రవారం ఉదయం బయల్దేరి వెళ్లారు. తొలుత గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కొల్లేరు గ్రామాల మీదుగా గుండుగొలను నుంచి ద్వారకా తిరుమలకు శనివారం యాత్ర చేరుకుంటుందని భక్తులు తెలిపారు. హిందూ ధర్మం దేశమంతా వికసించాలని గత పదేళ్లుగా కాలి నడకన యాత్ర చేస్తున్నామని పలువురు భక్తులు తెలిపారు.

## క్లుప్తంగా

### గురుకుల ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ


బీహెచ్.శ్రీనివాసరావు

**తాడేపల్లిగూడెం రూరల్:** మండలంలోని ఆరుగొలను డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో 2024-26వ విద్యా సంవత్సరానికిగాను ఐదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు ప్రిన్సిపల్ బీహెచ్.శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఐదవ తరగతికి 80 సీట్లు, ఎంపీసీ-40, బైపీసీ 40 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. పూర్తిగా ఆంగ్ల మాధ్యమ విధానంలో బోధన జరుగుతుందన్నారు. 2023-24వ సంవత్సరంలో నాల్గవ తరగతి, 10వ తరగతి చదివే వారు అర్హులుగా పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన కేంద్రాల్లో మార్చి 10వ తేదిన ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, ఫోన్ నెం.8977769998ను సంప్రదించాలని సూచించారు.

### బాలికల చదువు.. ఇంటికి వెలుగు


అంగన్‌వాడీ కేంద్రంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్తేరు రాణి

**తాడేపల్లిగూడెం రూరల్:** బాలికల చదువు ఇంటికి వెలుగునిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్తేరు రాణి అన్నారు. మండలంలోని కుంచనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో భేటీ బచావో... భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా తండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్తేరు రాణి మాట్లాడుతూ ఆడ, మగ అనే తారతమ్యం లేకుండా ఇరువురిని చదివించాలన్నారు. అలాగే, బాలికలకు 18 ఏళ్లు నిండకుండా వివాహాలు చేయరాదన్నారు. వరకట్నం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. బాలికలు తమ గౌరవంగా తల్లిదండ్రులు భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

### డైమండ్స్ సేవలు అందరికీ అందిస్తాం


దివ్యాంగులకు స్టేషనరీ అందజేస్తున్న డైమండ్స్ సభ్యులు

**తాడేపల్లిగూడెం (టీటీసీ):** లయన్స్‌క్లబ్ ఆఫ్ డైమండ్స్ సేవలను ప్రతి ఒక్కరికి అందిస్తామని, విద్యార్థులకు, వృద్ధులకు, పేదలకు అందేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు కొప్పిశెట్టి రమణయ్య అన్నారు. డైమండ్స్ సభ్యులు కాళ్ళ గోపికృష్ణ సహాయ సహకారాలతో శుక్రవారం భవిత సెంటర్‌లో దివ్యాంగులకు స్నాక్స్, స్టేషనరీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే బాలీశ్వరయ్య, ఎం.చంద్రకుమారి, కుందుం వెంకటేశ్వరరావు, ఆంజనేయస్వామి, హెచ్‌ఎం బి.జ్యోతి, సిబ్బంది తదితరులు హాజరైయారు.

### మాస్టర్ డిగ్రీలో గోల్డ్ మెడల్ సాధించిన నవీన్

**తాడేపల్లిగూడెం రూరల్:** మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన దాకే నవీన్ మాస్టర్ డిగ్రీలో గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణను కలిశారు. గోల్డ్ మెడల్ సాధించడం పట్ల నవీన్‌ను మంత్రి అభినందించారు. అనంతరం నవీన్ మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్‌కు వెళ్లాలనేది తన ఆకాంక్షగా పేర్కొన్నారు.

### పరిసరాల పరిశుభ్రత పాటించాలి


పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న హెల్త్ సిబ్బంది

**తాడేపల్లిగూడెం (టీటీసీ):** ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.వి.లక్ష్మణరావు పేర్కొన్నారు. వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాలైన వీకర్స్‌కాలనీ, బేబి సెంటర్, కడకట్ల, యాగర్లపల్లిలో శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు, క్షేత్ర స్థాయిలో పరిశీలనలు జరిగాయి. ర్యాలీలు చేశారు. లక్ష్మణరావు మాట్లాడుతూ దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికడదామన్నారు. ప్రతి వారం జరుగుతున్న డ్రై డేలను, వెక్టర్ నియంత్రణ, ఫీవర్ సర్వేల్లో అనుసరించాల్సిన పద్ధతులపై సిబ్బందికి అవగాహన కల్పించినట్లు చెప్పారు. దోమల వృద్ధి అరికట్టేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బేబీ, జయమేరి, సరళ, ఆదిలక్ష్మి, జ్యోతి, సరస్వతి, రజనీ, పోసమ్మ, కనకరత్నం , ఆశాలు, ఆరోగ్య సహాయకులు కాంతారావు, రామకృష్ణ, ప్రసాద్‌బాబు, శ్యామ్ పాల్గొన్నారు.

## జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

**ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ**


లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**పెంటపాడు:** ప్రతి నిరుపేద కుటుంబానికి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. తాడేపల్లిగూడెంలోని బలుసులమ్మ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం 1,120 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ సీఎం కొట్టు లబ్ధిదారులకు గృహ పత్రాలు, అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పరిపాలన అందిస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. సీఎం జగన్‌కు వస్తున్న ఆదరణను ఓర్వలేక ప్రతిపక్షాలు కుట్ర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

### జగనన్నకు కృతజ్ఞతలు


సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం టిడ్కో ఇళ్లను అందజేశారు. సీఎం జగనన్న, ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కృషి వల్ల టిడ్కో ఇల్లు వచ్చింది. ఇల్లు రావడం ఎంతో సంతోషంగా ఉంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

– మునగాల జయకుమారి, 1వ వార్డు టిడ్కో లబ్ధిదారురాలు

### సంతోషంగా ఉంది


ప్రభుత్వం ద్వారా పేదలకు ఎన్నో పథకాలు ఇస్తూనే ఇంకా నాకు పెద్ద కొడుకులా ఇంటి స్థలం పట్టా, ఇంటి తాళాలు అందజేశారు. ఇంతకన్నా ఏం కావాలి. నాకు ఒక నీడ దొరికింది. జగనన్న రుణం తీర్చుకోలేనిది. వచ్చే ఎన్నికల్లో జగనన్నే మళ్లీ రావాలి.

– మిరియాల అప్పలనరసమ్మ, 3వ వార్డు, టిడ్కో లబ్ధిదారురాలు

### నా ఆనందం పట్టలేనిది


నేను 10 వ వార్డులో వలంటీర్‌గా పనిచేస్తున్నాను. మా వార్డులో అందరికి పథకాలు అందేలా చూస్తున్నాను. వారందరితో పాటు ఇల్లు లేని నాకు కూడా టీడ్కో గృహం అందజేశారు. మళ్లీ జగన్నతో పాటు, మంత్రి కొట్టు సత్యనారాయణ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపుకు కృషి చేస్తా.

– కోటిపల్లి కుమారి, టిడ్కో లబ్ధిదారురాలు 10వ వార్డు

## మహిళా సాధికారతే జగనన్న లక్ష్యం


ఎంబ్రాయిడరీ షాపును ప్రారంభిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం అర్బన్:** మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. స్థానిక కోతిబొమ్మ సెంటరు వద్ద డ్వాక్రా సభ్యురాలు సునీతా కుమారి ఏర్పాటు చేసిన ఎంబ్రాయిడరీ షాపును ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడేందుకు మెప్మా సంస్థ అంజేస్తున్న సహకారాన్ని వినియోగించుకోవాలన్నారు. సునీతా కుమారికి రూ.2.10 లక్షల రుణంతో పాటు మెప్మా ఆధ్వర్యంలో మహిళా పట్టణ ప్రగతి యూనిట్ ద్వారా రూ.9,600 విలువగల మెటీరియల్‌ను ఉచితంగా అందజేశారు. మెప్మా అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణాకి ఒక్క యూనిట్ మంజూరైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల పట్టణ అధ్యక్షురాలు బోళం రామలక్ష్మి, మెప్మా సీవో శ్రీకాంత్, ఆర్‌పీలు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలపై వివక్ష చూపొద్దు


అత్తిలి మండలం ఉరదాళ్లపాలెంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం. శ్రీదేవి

**అత్తిలి:** ఆడ పిల్లలపై వివక్ష చూపవద్దని ఐసీడీఎస్ తిరుపతిపురం సెక్టార్ సూపర్‌వైజర్ ఎం శ్రీదేవి అన్నారు. శుక్రవారం అత్తిలి మండలం ఉరదాళ్లపాలెం గ్రామంలో ఎంపీపీ నెం-1 స్కూల్‌లో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు జరపడం చట్టరీత్యానేరమని, ప్రతి ఒక్కరూ చదువుకుని ఉన్నతస్థితికి చేరుకోవాలని కోరారు. శారీరకంగా శరీరం ఎదుగుదలకు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి కుమారి, ఉపాధ్యాయుడు వీవీ పరదేశి, అంగన్‌వాడీ కార్యకర్తలు సిహెచ్‌ఆర్‌కే కుమారి, జి నాగజ్యోతి, బాలికల తల్లులు పాల్గొన్నారు.

### ఆడపిల్లలను రక్షించుకోవాలి

**తాడేపల్లిగూడెం అర్బన్ :** ఆడపిల్లలను రక్షించుకోవాలని, చదించుకోవాలని సచివాలయ ఎంఎస్‌కే ఎండీ నజరీన్ సూచించారు. శుక్రవారం 14వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆడపిల్లలకు పోషణ, విద్య, ఆరోగ్యం, మానసిక ధైర్యం కల్పించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ కార్యకర్తలు టి సుజాత, కె ప్రసన్న, పీఎస్ సావిత్రి, ఏఎన్ఎం జయభారతి, సహాయకులు శబరి, సుజాత, పోసమ్మ పాల్గొన్నారు.

### జగన్నాథపురంలో భేటీ బచావో... భేటీ పడావో

**తాడేపల్లిగూడెం రూరల్:** మండలంలోని జగన్నాథపురం-4 సచివాలయం పరిధి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం భేటీ బచావో.. భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కే.శ్రీదేవి మాట్లాడుతూ బాలిక విద్య, లింగ వివక్ష, పోషకాహారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా సంరక్షణ కార్యదర్శి పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్

**పెంటపాడు:** ఆడుదాం.. ఆంధ్ర జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ఆకుతీగపాడు విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా శుక్రవారం భీమవరం డీఎన్ఆర్ కళాశాలలో జిల్లా స్థాయి పోటీలు ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ పోటీల్లో గ్రామ స్థాయి నుంచి ప్రతిభ కనపరుస్తూ వస్తున్న ఆకుతీగపాడుకు చెందిన కొల్లూరి హేమ శ్రీదేవి(బీ ఫార్మసీ), సబ్బవరపు ప్రసన్న (బీటెక్) లు జిల్లా కేంద్రంలో ఆడి తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అయితే వీరిద్దరికి కలెక్టర్ పి. ప్రశాంతి చేతుల మీదుగా ప్రత్యేక బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసినట్లు మండల క్రీడల ఇన్‌చార్జి డి. శేఖర్‌బాబు తెలిపారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయిలో ఆడి తృతీయ స్థానాన్ని పొందిన విద్యార్థులను ఎంపీపీ హైమావతి, ఎంఈవో టీవీ రామకృష్ణ, పీడీలు సత్తి కన్నారెడ్డి, ఆర్డీ కృపావరం, యోహాను, ఉమామహేశ్వరి, వైశాలి, గ్రామ సర్పంచ్ దాసం వెంకటేశ్వర్లు తదితరులు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు అభినందనలు



విద్యార్థులను అభినందిస్తున్న త్రోబాల్ అసోసియేషన్ ప్రతినిధులు

**తాడేపల్లిగూడెం (టీటీసీ):** ఇటీవల జిల్లా త్రోబాల్ టోర్నమెంట్‌లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ఇద్దరు క్రీడాకారులు, బాలబాలికలు సీహెచ్ ధరణి కుమార్ (తణుకు), పి.నాగరత్నం (తాడేపల్లిగూడెం) ఏపీ స్టేట్ మీట్‌కు ఎంపికైనట్లు జిల్లా త్రోబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సీహెచ్‌ఏఆర్‌కే వర్మ, జనరల్ సెక్రటరీ ఎస్ఎం శ్రీనాథ్‌లు తెలిపారు. ఇరువురు క్రీడాకారులు ఫిబ్రవరి 8 నుంచి 11 తేదీ వరకు ఢిల్లీలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆడుతారని తెలిపారు.

## 175 స్థానాల్లో వైఎస్సార్ సీపీ విజయం తథ్యం


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చీకటిమిల్లి మంగరాజు, తదితరులు

**తాడేపల్లిగూడెం (టీటీసీ):** వచ్చే ఎన్నికల్లో వైఎసార్ సీపీకి 175 స్థానాల్లో విజయం తథ్యమని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు అన్నారు. జిల్లా విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు మంగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం పెంటపాడు మండలంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా మంగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల అభివృద్ధి కోసం ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టారని, ఓర్వలేని చంద్రబాబు అండ్‌కో పచ్చపత్రికలు విషపు రాతలు రాస్తున్నాయని విమర్శించారు. చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో తన అధికారాన్ని దుర్వినియోగం చేసి, లక్షల కోట్లు సంపాదించుకున్నారని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాలకు పెద్ద పీట వేశారన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి ప్రేమ్, ఉన్నమట్ల ఏసురత్నం, రెడ్డి సూరిబాబు, జయబాబు, ఈశ్వరరావు, దేవాబత్తుల బాబి, ఫ్రిబాబు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వెళ్లి పింఛన్ అందజేత


విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధుడికి పింఛన్ అందజేస్తున్న దృశ్యం

**అత్తిలి:** జగనన్న తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము కానీయమని వలంటీర్‌లు సేవలందిస్తున్నారు. ప్రతి నెలా 1 నుంచి 5వ తేదీ వరకు ఎంత దూరమైనా వెళ్లి మరీ లబ్ధిదారులకు పింఛన్‌లు అందిస్తున్నారు. అత్తిలి మండలం కె సముద్రపుగట్టు గ్రామానికి చెందిన ఫించన్‌దారులు బండి దానేశ్వరరావు, గుడాల రామకృష్ణ, హైమావతిలకు సామాజిక ఫించన్ నగదును వలంటీర్ పద్మినీ అందజేశారు. వలంటీర్‌కు లబ్ధిదారులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌కు శిక్ష విధించాలి


ఇటుకులగుంట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వద్ద నిరసన తెలుపుతున్న ఐద్వా నాయకులు

**తాడేపల్లిగూడెం రూరల్:** బల్లిపాడులో విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కీచక ఉపాధ్యాయుడు శ్రీనివాస్ నెప్రూరాకు కోర్టులో జాప్యం లేకుండా వెంటనే శిక్ష విధించాలని ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఐద్వా) నాయకులు బి.యశోద, పాలపర్తి సత్యవతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ఇటుకులగుంట ప్రాథమిక పాఠశాల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీచక ఉపాధ్యాయుడి తీరుతో ఉపాధ్యాయ వృత్తిపై గౌరవం పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**తాడేపల్లిగూడెం (టీటీసీ):** లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. క్లబ్ కోశాధికారి జీడిగుంట హరిబాబు ఆర్థిక సహకారంతో శుక్రవారం స్థానిక కడకట్ల జనతా చారిటబుల్ ట్రస్ట్‌లో ఉచిత రక్త పరీక్షల శిబిరం జరిగింది. నిడమర్రు మండలం డిప్యూటీ తహసీల్దార్ ఏలూరి శేఖర్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ తాడేపల్లిగూడెం అధ్యక్షుడు వంగపండు రామ మోహన్‌రావు, రీజియన్ చైర్మన్ మదన్ మోహన్ అగర్వాల్, క్లబ్ సెక్రటరీ చిన్నం జగదీష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మొదటి అదనపు జిల్లా జడ్జి వారి న్యాయస్థానం, ఏలూరు, ప.గో.జిల్లా
EP No: 375/2017 in AC No: 117/2015
Between:
M/s. శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, తాడేపల్లిగూడెం... DHR/క్లైమెంట్
మరియు
యర్లపల్లి సత్యనారాయణ & ఇతర్స్ .... JDR's / రెస్పాండెంట్స్
ఆస్తి వేలం ప్రకటన
అందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబర్ అమలు పిటీషన్‌లో 2వ జె.డి.ఆర్. యొక్క ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వులు మేరకు ది.19-02-2024 తేదీన ఉదయం 10.30 ని॥లకు కోర్టు వారు వేలం వేయబడును. కావున వేలం పాట నందు ఎవరైనా పాల్గొనవచ్చును. వేలం పాట షరతులు శ్రీ కోర్ట్ వారి నుండి తెలుసుకొనవచ్చును.
వేలం ఆస్తిలో 1వ ప్రతి వివరం: ప॥గో॥జిల్లా, తాడేపల్లిగూడెం ఎస్.ఆర్.ఓ, తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, 21వ వార్డ్ కొబ్బరితోట ఏరియా, తెనాలి రామకృష్ణ స్ట్రీట్, ఓల్డ్ అస్సెస్‌మెంట్ నెం.714 కు నకు క్రొత్త అస్సెస్‌మెంట్ నెం.1080013246, ఓల్డ్ డోర్ నెం.12-3-3/1 నకు క్రొత్త డోర్ నెం.12-3-22 రు లో ఈ దిగువ హద్దుల మధ్య ఉన్న మొత్తం 202.4 చ॥గ॥లలో గల మూడు అంతస్థులు గల గ్రూప్ హౌస్ బిల్డింగ్ ఆస్తి ఆస్తిలో 2వ జె.డి.ఆర్.కి గల అవిభక్త హక్కులు గల 30 చ॥గ॥ల స్థలం ఆస్తి.
తూర్పు: రోడ్డు, దక్షిణం: రోడ్డు, పడమర: కొప్పిశెట్టి వీరన్న మరియు ఇతరుల స్థలం, ఉత్తరం: అర్జగర్ల తిరుపతిరావు గారి స్థలం
వేలం ఆస్తిలో 2వ ప్రతి వివరం: ప॥గో॥జిల్లా, తాడేపల్లిగూడెం ఎస్.ఆర్.ఓ, తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, 21వ వార్డ్ కొబ్బరితోట ఏరియా, తెనాలి రామకృష్ణ స్ట్రీట్, ఓల్డ్ అస్సెస్‌మెంట్ నెం.714 కు నకు క్రొత్త అస్సెస్‌మెంట్ నెం.1080013246, ఓల్డ్ డోర్ నెం.12-3-3/1 నకు క్రొత్త డోర్ నెం.12-3-22 రు లో మొత్తం 202.4 చ॥గ॥లలో పైన చెప్పిన 1వ ప్రతి ఆస్తి హద్దులో గల గ్రూప్ హౌస్ బిల్డింగ్‌లో జె.డి.ఆర్. నెం.2 కి అవిభక్త హక్కులతో గల చ॥గ॥30.00 లు మరియు అందలి ఫ్లాట్ నెం.1 కు బిల్డింగ్‌కి హద్దులు: మూడు అంతస్థులు గల గ్రూప్ హౌస్ బిల్డింగ్ ఆస్తి ఆస్తిలో 2వ జె.డి.ఆర్.కి గల అవిభక్త హక్కులు గల 30 చ॥గ॥ల స్థలం ఆస్తి.
తూర్పు: ఓపెన్ టు స్కై దక్షిణం: ఓపెన్ టు స్కై పడమర: ఓపెన్ టు స్కై ఉత్తరం: జాయింట్ కారిడార్
పై రెండు ప్రతుల మధ్య గల ఆస్తి నందు 2వ జె.డి.ఆర్.గల విద్యుత్, ఉమ్మడి నీటి వినియోగం, మోటర్ సైకిల్‌కి మరియు కార్ పార్కింగ్ చేసుకొనుటకు, మెట్లు, వరండాలు, నడకదారి మరియు యావత్తు ద్వారా ఉమ్మడి హక్కులు మరియు ఈ ఆస్తికి గల యావత్తు ఈజిమెంటు హక్కులతో సహా.
డి.హెచ్.ఆర్. విలువ: రు.4,00,000/-, కోర్ట్ అదీన విలువ: రు.10,00,000/-
ప్రదేశం
ది.02-02-2024
నేమాల సుబ్రహ్మణ్యం, అడ్వకేట్, ఏలూరు. సెల్: 91337 72717

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తాడేపల్లిగూడెం
90102 23729
90100 68395
63097 62918
తణుకు
90108 43311
90100 51493
Office mail : tpgadvt@gmail.com